క్లుప్తంగా

నేడు ఉచితంగా కంటి పరీక్షలు

నల్లగొండ టూటౌన్: నల్లగొండలోని యూటీఎఫ్ భవన్‌లో మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్ చంద్ర, ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్‌పై ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి కూడా ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తారని తెలిపారు.

15న ఆలయ కౌలు భూములకు వేలం పాట

కనగల్ : మండల పరిధిలోని ఎం గౌరారం గ్రామ శివారులో గల అనుముల మండలం మారెపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన భూములకు ఈ నెల 15న మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద కౌలుకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ నంబర్ 1నుంచి 70 వరకు గల 189–33 ఎకరాల భూమికి వేలం పాట నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే రైతులు గంట ముందుగా రూ.10,000 చెల్లించి పాల్గొనాలన్నారు. ఒక డిపాజిట్‌కు ఒక వేలం పాట మాత్రమే ఉంటుదన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు, బంధువులు, కుటుంబ సభ్యులు దేవస్థానానికి ఎటువంటి బకాయిలు ఉండకూడదన్నారు. వివరాలకు ఆలయ అధికారి నంబర్ 99591 98949 సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయతీ పరిధి పెరమాండ్లబావి గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు గురువారం తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, ఎస్‌ఐ అంతిరెడ్డిలకు ఫిర్యాదు చేశారు. 1988లో ప్రభుత్వ స్థలంలో నూతన కాలనీ ఏర్పాటు చేశారని అందులో ప్రభుత్వ పాఠశాల, నీటి ట్యాంకు నిర్మించినట్లు గ్రామస్తులు తెలిపారు. మిగిలిన స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కట్టంగూర్ సిద్ధయ్య, సాయికుమార్, అజయ్, లింగస్వామి, నరేందర్‌రెడ్డి, శివ, అంజిరెడ్డి, మధు, శశికాంత్, శ్రీకాంత్, స్వామి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు విక్రయించాలి


రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ హేమలత

మర్రిగూడ : రైతులకు ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు విక్రయించాలని ఏఓ హేమలత ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు ఆగ్రోస్ ఫర్టిలైజర్ దుకాణం వద్ద విత్తన ప్యాకెట్లను పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యత గల విత్తనాలను రైతులకు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో దుకాణదారులు మల్లేష్, రాములు ఉన్నారు.

మిషన్ భగీరథ సర్వే


మర్రిగూడలో సర్వే చేస్తున్న కార్యదర్శి యూసుఫ్

మర్రిగూడ : మిషన్ భగీరథ నీటి సరఫరాపై మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్వే చేపట్టారు. నీరు చేరుతున్న ఇంటి సభ్యుల ఆధార్ వివరాలను నమోదు చేసుకుంటున్నామని వారు తెలిపారు. సర్వేను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. కార్యక్రమంలో మర్రిగూడ పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, ఆయా గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ ఆలయ బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సీతారాంపురంలో గల గీతామందిర్ (గోవింద క్షేత్రం)లో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయ ద్వితీయ బ్రహ్మోత్సవాలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితులు మంత్రోత్సాల మధ్య ప్రత్యేక పూజలు అనంతరం సూర్యకాంత, శిలాజ అగ్నిఆరాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, శాంతిపాకం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను నిర్వహించారు. నిర్వాహకులు బండారు కుశలయ్య, చీదేళ్ల వెంకటేశ్వర్లు, వేణు, మట్టయ్య, వెంకటదుర్గ ప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్,కృష్ణమూర్తి, నారాయణరావు, రామారావు, శివకుమార్, సాంబమూర్తి, లక్ష్మీనారాయణ, రాము, లింగయ్య, తదితరులున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు

- రేపటి నుంచి దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు


దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం


శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు




రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తుల విగ్రహాలు

కనగల్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచి అధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోంది దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం. ప్రతి సంవత్సరం మే, జూన్ నెలలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనాయితీ. ఇందులో భాగంగా ఈ నెల 15నుంచి 17వరకు జరగనున్న ఉత్సవాలకు ఆలయాన్ని సకల హంగులతో ముస్తాబు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, లైటింగ్ తదితర పనులను ఆలయ సిబ్బంది చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో అమ్మవారి ఉత్సవాలకు భక్తులు హాజరుకానున్నారు. ఆలయం వద్ద సెంట్రల్ లైటింగ్, వంతెన నిర్మాణ పనులు, రెండు వరుసల రోడ్డు, డ్రెయినేజీ పనులు జరుగుతున్నాయి.

కోరిన కోర్కెలు తీర్చే తల్లి..

కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా, భక్తులకు ఆరాధ్య దేవతగా రేణుక అమ్మవారు వెలుగొందుతోంది. ఈ ఆలయం నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి దేవరకొండ రోడ్డుపై 11కిలో మీటర్ల దూరంలో ఉంది. అన్ని మతాల వారు అమ్మవారిని దర్శించుకుని ఆలయ చుట్టూ ప్రదక్షిణలు చేసి వేపచెట్టుకు ముడుపు కట్టి మొక్కులు చెల్లించుకుంటారు.

16న రేణుక అమ్మవారి కల్యాణ మహోత్సవం

ఈ నెల 15 నుంచి 17వరకు జరగనున్న రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 15న నిత్య పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభిస్తారు. సాయంత్రం ఎదుర్కోళ్ల మహోత్సవం ఉంటుంది. 16న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 22వ వార్షిక కల్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ దేరం భాస్కరశర్మ, ఆలయ అర్చకులు నాగోజు మల్లాచారి, శ్రవణాచారి, సుదర్శచార్యులు, గాదె ఉమామహేశ్వరరావు, దామోదర్‌రావుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. 17న 108 కలశములతో అష్టోత్తర శతఘటాభిషేకం, సాయంత్రం 4గంటలకు పర్వతగిరి, దర్వేశిపురం గ్రామాల నుంచి బోనాలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆలయ అధికారులు తెలిపారు.

హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి, గుత్తా..

ఉత్సవాలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రేణుక అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ అధికారులు కోరారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం



దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. ఇప్పటికే ఆలయం వద్ద లైటింగ్, కల్యాణానికి వచ్చే భక్తులకు ఎండ తాకకుండా చలువ పందిళ్లు, మంచి నీటి వసతి కల్పిస్తున్నాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటాం. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి.

– జిల్లేపల్లి జయరామయ్య, ఆలయ ఈఓ

బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా


బీమా చెక్కు అందజేస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అమలు చేసిన బీమా సౌకర్యంతో కార్యకర్తల కుటుంబాలకు కొండంత భరోసా చేకూరుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 1వ వార్డుకు చెందిన బొడ్డు సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సైదులు బీఆర్‌ఎస్‌లో పార్టీ సభ్యత్వంతోపాటు బీమా సౌకర్యం ఉండడంతో అతడి కుటుంబ సభ్యులకు మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, కౌన్సిలర్ రాచకొండ సునీల్‌గౌడ్, పల్లె విజయ్, చెవుగోని అఖిల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ధర్నా


ధర్నా చేస్తున్న రైతు సంఘం ప్రతినిధులు

నకిరేకల్ : రైతులకు కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని వివిధ బ్యాంకుల ఎదుట గురువారం ధర్నాలు చేపట్టి ఆయా బ్యాంక్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కందాల ప్రమీల మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమైనందున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితిని పెంచి రైతులకు రుణాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంకట్ రంగారెడ్డి, వెంకటయ్య, యానాల కృష్ణారెడ్డి, ప్రకాష్‌రావు, స్వరుప, పరమప్పా, లక్ష్మణ్‌రావు, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు ఆకుల భాస్కర్, కొప్పుల అంజయ్య, మర్రి బక్కయ్య, జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి సత్కారం

మర్రిగూడ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గురువారం మునుగోడులో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎం.నర్సిరెడ్డి, రాజు, నేమాల బెనర్జీ, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, రాపోలు యాదగిరి, చిట్యాల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

కనగల్ : సీపీఎం సీనియర్ నాయకుడు నర్సింగ్ పెద ఇద్దులు మరణం పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఇద్దులు మృతదేహం వద్ద గురువారం వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గీత కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారానికి ఇద్దులు కృషిచేశారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, నన్నూరి వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి కందుల సైదులు మండల కమిటీ సభ్యులు ఎండీ అక్రమ్, ఎండీ సుల్తానా, బ్రహ్మనందరెడ్డి, మాజీ సర్పంచులు చిట్ల లింగయ్య, నర్సింగ్ కృష్ణయ్య, ఎంపీటీసీ పాలకూరి సైదులు, శ్రీహరి, దోమలపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని బీసీ బాలురు, బాలికలు, బీసీ బాలికల కళాశాల వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆయా హాస్టళ్ల సంక్షేమాధికారుల గామయ్య, జి. లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు బాలురు, బాలికల వసతి గృహాల్లో, బాలికల కళాశాల వసతి గృహంలో ప్రవేశానికి వివిధ కళాశాలల్లో చదివే బాలికలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు బాలుర వసతి గృహం అధికారి గామయ్య నంబర్ 9490034502, కళాశాల వసతి గృహం అధికారిణి జి.లక్ష్మీ సెల్ నంబర్ 9908278985 లను సంప్రదించాలని కోరారు.

చిట్యాల మండలం ఉరుమడ్లలో..

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గల బీసీ హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ హాస్టల్ వార్డెన్ సంజీవ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం హాస్టల్స్‌లో 85 సీట్ల వరకు ఖాళీలున్నట్లు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 9618414333లో సంప్రదించాలని కోరారు. అర్హత గల విద్యార్థులు హాస్టల్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి


వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

చండూరు : మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ గురువారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ పనులు మొదలుపెట్టి సుమారు పది నెలలు కావొస్తున్నా ఇంకా పూర్తిచేయలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి ఆర్థికసాయం

కనగల్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వెలుగు నాగార్జున( )బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. నాగార్జునకు భార్య నలుగురు చిన్నారులు ఉన్నారు. నిరుపేద నాగార్జున కుటుంబ పరిస్థితిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ వివరించాడు. దీంతో మంత్రి స్పందించి లక్ష రూపాయల సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి రూ.10 వేలు అందించాడు. అదే విధంగా కనగల్ గ్రామానికి చెందిన నర్సింగ్ పెద్ద ఇద్దులు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.25వేల నగదు పంపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, నర్సింగ్ లక్ష్మయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు హఫీజ్, మాజీ ఉప సర్పంచ్ సింగం పెద్దులు, జినుకుంట్ల అంజయ్య, సైదిరెడ్డి, జానయ్య, శంకర్, శ్రవణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


నార్కట్‌పల్లి : విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడబ్ల్యూపీ అండ్ బీ నిధులు రూ.27 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, పంచాయతీరాజ్ డీఈ శైలజ, ఏఈ వెంకటనర్సయ్య, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంఈఓ మేక నాగయ్య, హెచ్‌ఎం అంబటి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య పీఎస్ హెచ్‌ఎం ఇందిరాదేవి తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

చిట్యాల: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను అందజేసి మాట్లాడారు. ఎంఈఓ కె.నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ జయలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, హెచ్‌ఎంలు కరుణాకర్‌రెడ్డి, గోలి స్లీవమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అండాలు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా మోహన్‌రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

నార్కట్‌పల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్నామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ఉమేష్, ప్రధానోపాధ్యాయుడు రాములు, పీఆర్ డీఈ మహేష్, ఎంపీఓ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉశయ్య తదితరులు ఉన్నారు.

యూనిఫాం, పుస్తకాల పంపిణీ

మునుగోడు: మండలంలోని దుబ్బకాల్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆ పాఠశాల హెచ్‌ఎం యూసుఫ్‌పాష ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాం, పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరిత, గ్రామస్తులు తదితరులపాల్గొన్నారు.

యూనిఫాం అందజేత

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎంపీటీసీ గొరిగే సత్తయ్య యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుధాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సింగం రేణుక, ఐకేపీ సీసీ అండాలు, ఉపాధ్యాయులు లచ్చిరాం నాయక్, నరసింహ, మల్లేష్, సాయిరాం, వెంకటేశ్వరరావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

నకిరేకల్ : బడి బాట కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మండలంలోని చందుపట్ల, మండలాపురం గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గురువారం ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, పాఠశాల హెచ్‌ఎం కడారి అనిత, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, గాదగోని కొండయ్య, దండి నాగేశ్వరరావు, బండ వెంకట్‌రెడ్డి, తీగల వెంకటయ్య, ప్రభాకర్, రామయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.


నకిరేకల్ : చందుపట్ల పాఠశాలలో విద్యార్థులతో ఎంపీపీ శ్రీదేవి


మునుగోడు: యూనిఫాం, పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం యూసుఫ్‌పాష


గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి పాఠశాలలో..

మరమ్మతులకు నోచుకోని నారెగూడెం రోడ్డు

- పది సంవత్సరాలుగా పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


కల్వర్టు వద్ద ధ్వంసమైన రోడ్డు


రోడ్డు అంచు మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా ఉన్న నారెగూడెం రోడ్డు

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు గ్రామం నుంచి నారెగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. పది సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు వరదలు ఉధృతంగా రావడంతో నారెగూడెం గ్రామ శివారులోని హాసిఫ్‌నహర్ కాలువ సమీపంలో సుమారు అరకిలో మీటరు మేర రోడ్డు కోతకు గురైంది. దీంతో వారం రోజుల పాటు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అప్పట్లో తాత్కాలిక మరమ్మతుల కింద మట్టిపోసి వదిలేశారు. నాటి నుంచి నేటివరకు బీటీ రోడ్డు వేయకపోవడంతో వర్షాకాలం మట్టిపోసిన ప్రాంతంలో రోడ్డుపై నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. రోడ్డు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి వరద నీరు ప్రవహించి రైతులు పంట నష్టపోతున్నారు. కల్వర్టు పక్కనే ఉన్న రైతులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డును కమ్మేసిన కంపచెట్లు

మట్టిపోసిన తర్వాత మరలా వర్షాలతో రోడ్డు అంచులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. రోడ్డు మరమ్మతులకు గురై 10 సంవత్సరాలు గడుస్తున్నా సంబంధిత అధికారులు నేటికీ పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డుకు ఒక వైపు పూర్తిగా అంచులు కొట్టుకుపోవడంతో ఎదురెదురుగా రెండు వాహనాలు వచ్చినప్పుడు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే ప్రాంతంలో కల్వర్టు వద్ద మట్టి కొట్టుకుపోవడంతోపాటు సమీపంలో మూలమలుపు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు జంకుతున్నారు. మట్టి పోసిన ప్రాంతంలో నేటికి మరమ్మతులు పూర్తిస్థాయిలో చేయకపోవడంతో ఈ దారిగుండా వెళ్లేందుకు తిప్పలు తప్పడం లేదు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి దగ్గరకు వచ్చేంత వరకు కోతకు గురైన రోడ్డు కనిపించకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి రోడ్డు అంచు వెంబడి మరమ్మతులు చేపట్టడంతోపాటు మూలమలుపుల వద్ద కంపచెట్లను తొలగించాలి గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



పది సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకున్నారు. వర్షం వచ్చినప్పుడు కల్వర్టు పక్కనే నా పొలంలోని వరద నీరు వచ్చి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అధికారులు వచ్చి పరిశీలిస్తున్నారే తప్ప మరమ్మతులు చేపట్టడం లేదు. సంబంధిత అధికారులు పరిశీలించి స్పందించి కల్వర్టుకు, రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మతుల చేపట్టాలి.

- దుప్పెల్లి రామచంద్రయ్య, నారెగూడెం

మాడుగులపల్లి ఏపీఎంగా చంద్రశేఖర్



మాడుగులపల్లి : మండల ఐకేపీ ఏపీఎంగా భాషపాక చంద్రశేఖర్ గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన దేవరకొండ ఎస్‌వీఈపీ బ్లాక్ ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. మాడుగులపల్లి ఏపీఎంగా పనిచేస్తున్న అనూక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానంలో చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

జీరాక్స్ మిషన్ బహూకరణ

కేతేపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు పసుపులేటి లీల మార్చి 2024లో పదవీ విరమణ పొందారు. కాగా విద్యార్థులు అవసరాల దృష్ట్యా తనవంతుగా సుమారు రూ.20వేలు విలువ చేసే జీరాక్స్ మిషన్‌ను గురువారం పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి శ్రీనివాసరావు, హెచ్‌ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జీరాక్స్ మిషన్ అందజేస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయురాలు పసుపులేటి లీల

ఇళ్లలోకి వచ్చి చేరుతున్న వర్షపు నీరు


ఇళ్లలోకి చేరుతున్న వర్షపు నీరు

మునుగోడు: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని మంగలిదొడ్లగూడెంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోంది. మునుగోడు–నార్కట్‌పల్లి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఆ గ్రామంలో గత ఏడాది రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో రోడ్డు ఎత్తు పెరగడంతో గ్రామంలో రోడ్డు వెంట ఉన్న ఇళ్లు రోడ్డుకు కిందికి అయిపోయాయి. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా ఆ నీరంతా ఇళ్లలో వచ్చి చేరుతోంది. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పక్కన నుంచి ప్రత్యేక కాల్వ ఏర్పాటు చేయించి నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేంద్ర మంత్రికి వినతి

నకిరేకల్ : పంచాయతీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు దివ్యాంగులకు 5శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి .కిషన్‌రెడ్డికి తెలంగాణ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ గురువారం ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు సంఘం నాయకులు ఉన్నారు.